రైతు బజారులలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం లోని రైతుబజారులలో కూరగాయల ధరలు. టమాట రూ.23, వంకాయ 45, బెండ 35, పచ్చిమిర్చి 40, కాకర 38, బీర 38, క్యాబేజి 23, ఫ్రెంచి బీన్స్ 45, క్యారెట్ 50, దొండ 28–35, చిక్కుడు 75, గోకర 50, బీట్‌రూట్ 45, క్యాప్సికం 60, ఆలు 23, దోస 18, సొర 15, పొట్ల 23, ఉల్లిగడ్డ 22, చామగడ్డ 23. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

చెత్త కుప్పలు తొలగించండి



రోడుపై పేరుకుపోయిన చెత్త

మలక్‌పేట: మూసారంబాగ్, అక్బర్‌బాగ్ డివిజన్లలో ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధంగా మారుతున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం సిబ్బంది నిర్లక్ష్యంతో కాలనీలన్నీ కంపు కొడుతున్నాయని ఆయా ప్రాంతాల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల వద్దకు వచ్చే చెత్త తరలింపు వాహనాలు కొన్ని ప్రాంతాలకే వెళ్తున్నాయని ఫుట్‌పాత్‌లపై పేరుకుపోయి చెత్తకుప్పలతో నడిచేందుకు వీలు లేని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. శాలివాహననగర్, సలీంనగర్, ఎస్‌బీహెచ్‌కాలనీ ఈస్ట్‌ప్రశాంత్‌నగర్ ఫుట్‌పాత్‌లపై పేరుకుపోతున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని కోరుతున్నారు.

జహంగీర్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: జహంగీర్‌నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని జహంగీర్‌నగర్‌లో ఆయన పర్యటించగా రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దశలవారీగా సమస్యలన్నీ పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, హరీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



ఎల్‌బీనగర్: హయత్‌నగర్‌లోని దసరా గుడి ప్రాంగణంలో ఆదివారం బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, పారంగ రమేష్, స్కైలాబ్, సాయిచంటి పాల్గొన్నారు.

ఇక్కడ ఉండలేని దుస్థితి..

బయటకు వెళ్లలేని పరిస్థితి

- దివ్యాంగ వసతి గృహంలో వసతుల లేమి
- ముద్దన్నం, నీళ్లచారే..
- అపరిశుభ్రంగా మరుగుదొడ్లు
- శిథిలావస్థ భవనంలో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు

అది పేరుకే సంక్షేమ హాస్టల్.. మరుగుదొడ్లకు తలుపులుండవు.. తలుపులు ఉంటే నీళ్లురావు..పురాతన శిథిలావస్థకు చేరిన భవనం, హాస్టల్ భవనంలోని గదుల ముందే నిత్యం మురుగు పరుగు. దోమలు, ఈగలు, ఎలుకలు, బొద్దింకల స్వైర విహారం. దుప్పట్లు లేక చలికి గజగజ వణుకు అది చాలదన్నట్లు తినేందుకు వీలుపడని రాళ్లు, ఇసుకతో ముద్దన్నం నీళ్లచారు. ఉడికీ ఉడకని కూరలతో ముద్ద మింగుడు పడని దుస్థితి. ఇదీ చంపాపేట డివిజన్ రెడ్డికాలనీలోని ప్రభుత్వ బాలుర దివ్యాంగ విద్యార్థుల హాస్టల్ దుస్థితిపై ప్రత్యేక కథనం.

–చంపాపేట



సమస్యలు పరిష్కరించాలంటూ అధికారులను నిలదీస్తున్న దివ్యాంగ విద్యార్థులు (ఫైల్)

195 విద్యార్థులకు ఆరుగురే సిబ్బంది..

నాలుగు దశాబ్దాల పురాతన శిథిలావస్థకు చేరిన అద్దె భవనంలో 19 సంవత్సరాలుగా హాస్టల్ కొనసాగుతుంది. వసతి గృహంలో 195 మంది వికలాంగ విద్యార్థులు ఉంటూ ఉన్నత చదువులు, పోటీ పరీక్షలకు పుస్తకాలతో కుస్తీ పడుతూనే మౌలిక సమస్యలతో సహజీవనం చేస్తున్నారు. వికలాంగ విద్యార్థుల వసతి గృహంలో కనీస సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని ప్రచార ఆర్భాటాలు చేస్తున్న ప్రస్తుత పాలకులు క్షేత్రస్థాయిలో ఆచరణ మాత్రం శూన్యమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ పది మంది విద్యార్థులకు ఒక సహాయకుడిని నియమించాల్సి ఉండగా హాస్టల్‌లో కేవలం వార్డెన్, కుక్‌లతో కలిసి మెత్తం ఆరుగురు సిబ్బందితో కానిచ్చేస్తున్నారు.

కాస్మోటిక్స్, ఖర్చులు కట్..

గత రెండు సంవత్సరాలుగా నోట్ పుస్తకాలు, కాస్మోటిక్స్, ఇతర ఖర్చుల కోసం నెలకు అందించే రూ.200 మంజూరు కావడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులందరికీ సరిపోడే స్నానాల గదులు, మరుగు దొడ్లు ఉన్నప్పటికీ కొన్నింటికి తలుపులు లేక నిరుపయోగంగా ఉన్నాయని, స్నానాల గదులు, మరుగు దొడ్లు, డైనింగ్ హాల్, వాష్ ఏరియాను నిత్యం అపరిశుభ్రంగానే ఉంటుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కటిక నేలపై బొద్దింకలు, ఈగలు, దోమలు స్వైర విహారం నడుమే చలికి వణుకుతూ నిద్రించాల్సి దుస్థితి ఏర్పడుతుంది.

గదుల ముందే మురుగు పరుగు..

హాస్టల్ భవనంలోని డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరటంతో నిత్యం విద్యార్థుల గదుల ముందే మురుగు పరుగు పెడుతూ గడపదాటి బయటకు రాలేని దుస్థితి ఉందని బోరుమంటున్నారు. కల్తీతో కూడిన మటన్, ఉడికీ ఉడకని కూరలు, అన్నంలో పురుగులు, మెరిగలు, రాళ్లు, మట్టి పెడ్డలు వస్తున్నాయని ఇదేమని ప్రశ్నిస్తే వార్డెన్ నిర్లక్ష్యంగా సమాధానమిస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

ఇంత నిర్లక్ష్యమా



శిథిలావస్థకు చేరిన భవనంలో మౌలిక వసతులు లేక సమస్యలతో సహజీవనం చేయాల్సిన దుస్థితి ఉంది. తినడానికి అన్నం సరిగ్గా ఉండదు.. గదులు ముందే మురుగు పరుగు. కిటికీలకు తలుపులు, దోమతెరలు లేవు. మరుగుదొడ్లలో ముక్కుపుటలదిరే దుర్వాసన వస్తోంది. వికలాంగులంటే ఇంత నిర్లక్ష్యమా.. ఉన్నతాధికారులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.

–అందె రాంబాబు, వికలాంగుల హక్కుల పోరాట సమితీ జాతీయ కార్యవర్గ సభ్యులు

నూతన భవనంలోకి మార్చాలి..



19 ఏళ్లుగా పురాతన భవనంలో మురుగు పరుగు, ఎలుకలు, బొద్దింకలు నడుమ సహజీవనం చేస్తున్నాం. పేరుకే మటన్ కర్రీ.. కల్తీ పదార్థాలత వండుతున్నారు. తమ సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తే దివ్యాంగ సంక్షేమ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఏర్పాట్లు చేసి ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడరు. ఇక్కడ ఉండలేని దుస్థితి.. బయటకు వెళ్లలేని పరిస్థితి. ఉన్నతాధికారులు స్పందించకుంటే నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభింపచేస్తాం.

– రామ్‌చందర్, పీజీ విద్యార్థి



వంటగదిలో ధ్వంసమైన ఫ్లోరింగ్



నీళ్లచారులా మటన్ కర్రీ



ధ్వంసమైన మరుగుదొడ్ల తలుపులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కృష్ణానగర్‌కాలనీలో ఆదివారం నిర్వహించిన పర్యావరణం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడారు. రోడ్లపై చెత్తను వేయవద్దని, నీటిని వృథా చేయరాదని సూచించారు. కాలనీ అంతర్గత రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయరాదన్నారు.

ఘనంగా యోగా సమారోహ్



మన్సూరాబాద్: డివిజన్ పరిధి మహావీర్ హరిణి వనస్థలి జాతీయ పార్కు ప్రధాన గేటు వద్ద వాకర్స్ అసోసియేషన్, భారతీయ యోగా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం యోగా సమారోహ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో వివిధ యోగాసానాలు వేయించి యోగాతో కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు.

ఆటస్థలం అభివృద్ధికి కృషిచేస్తా



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన అసోసియేషన్ సభ్యులు

నాగోలు: బండ్లగూడ ఫతుల్లాగూడలో గతంలో ఆటస్థలం కోసం కేటాయించిన స్థలాన్ని అభివృద్ధి చేసిన అందుబాటులో తీసుకురావాలని ఆదివారం జైపురికాలనీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. గతంలో జైపురికాలనీ పరిసర ప్రాంతంలో ఆటస్థలం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఫతుల్లాగూడలో ప్రభుత్వం స్థలం కేటాయించారు. కానీ.. అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడంతో చిన్నారులు ఆటస్థలం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేటాయించిన స్థలాన్ని అభివృద్ధి చేసి అందుబాటులో తీసుకురావాలని ఎమ్మెల్యేను కోరగా త్వరలోనే ఆట స్థలం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

మన్సూరాబాద్: పద్మశాలీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. మహావీర్ హరిణివనస్థలి జాతీయ పార్కు ప్రాంగణంలోని అనన్య ఎకో పార్కులో ఆదివారం నిర్వహించిన పద్మశాలి రాష్ట్రస్థాయి దసరా మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేళాలో ఉచిత వైద్య శిబిరం, వివాహ పరిచయ వేదిక, ఉచిత న్యాయ సలహాలను అందించారు. మహిళలకు ఆటలపోటీలు నిర్వహించిన ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, పున్న గణేష్ నేత, కర్నాటి వెంకటేశం, కొకుంట్ల రవితేజ, సుధాకర్, గడ్డం లక్ష్మినారాయణ, బురుగు తులసీ దాస్, సీత ఆంజనేయులు, గుర్రం శ్రావణ్, జెల్ల సూర్యకాంత, జగన్నాథం, తలాటీ రమేష్, గుర్రం విశ్వేశ్వర్, శ్రీనివాస్, ఊర్కొండ రమాదేవి పాల్గొన్నారు.



దసరా మేళాలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్. రమణ

అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆజంఅలీ

చాదర్‌ఘాట్: మైనారిటీలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని ఆ పార్టీ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఆజం అలీ అన్నారు. ఆదివారం ఆయన జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎటు వెళ్లినా బీఆర్‌ఎస్ పార్టీకి స్పందన వస్తోందన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని విధాలుగా గెలుపు ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం

చాదర్‌ఘాట్: రైతులు, వినియోగదారులు, వ్యాపారులతో నిత్యం రద్దీగా ఉండే మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మార్కెట్ ఎస్‌జీఎస్ చిలుక నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో దాదాపు 400 దుకాణాలు ఉండగా 10కి పైగా ఉల్లిపాయల షెడ్లు ఉన్నాయన్నారు. దూర ప్రాంతాల నుంచి మార్కెట్‌కు వచ్చే వారికి దుకాణాల నంబర్లు, షెడ్ల వివరాలు తెలియక ఇబ్బందులకు పడుతున్నందున సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే తలెత్తిన డ్రైనేజీ సమస్య

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లో గత ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ వ్యవస్థను చిన్నాభిన్నం చేయడంతోనే సమస్యలు తలెత్తుతున్నాయిని ఏఐసీసీ కో–ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని అల్మాస్‌గూడ 24, 26 డివిజన్లలోని ఎంఆర్‌ఆర్ కాలనీ, సాయిహోమ్స్, వెంకటేశ్వర కాలనీల్లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ లైన్లను ఆయన పరిశీలించారు. కాలనీల్లో స్థానికులు పడుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వెంకటాచారి, మాధవరెడ్డి, తారాచంద్, వీరులాల్, మోహన్ తదితరులు ఉన్నారు.

పార్కు స్థలాలు మున్సిపల్‌కు రిజిస్ట్రేషన్

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలోని శ్రీశ్రీ హోమ్స్ కాలనీలో ఉన్న రెండు పార్కు స్థలాలను, అలాగే సిమ్మింగ్‌పూల్‌ను బడంగ్‌పేట్ మున్సిపల్‌కు శనివారం రిజిస్ట్రేషన్ చేశారు. ఆదివారం శ్రీశ్రీ హోమ్స్ కాలనీలో అసోసియేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యులుగా మాజీ కార్పొరేటర్ కవిత, అల్మాస్‌గూడ మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సిమ్మింగ్ పూల్, పార్కులను ప్రభుత్వానికి చెందే విధంగా రిజిస్ట్రేషన్ చేయడంపై కాలనీవాసులకు అభినందనలు తెలిపారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రంజిత్‌కుమార్ తన హయాంలో నిర్ణయం తీసుకోవడం గర్వించదగిన విషయమన్నారు. ఈ కాలనీని స్ఫూర్తిగా తీసుకొని కార్పొరేషన్‌లో ఏర్పడ్డ కాలనీలకు కేటాయించిన పార్కు స్థలాలను, ఓపెన్ ప్లాట్లను, ఇతర అవసరాల కోసం వదిలివేసిన వాటిని ముందుగా మున్సిపల్‌కు చెందే విధంగా ఆయా వెంచర్‌దారులు అప్పగిస్తే మంచిదన్నారు. ఈ నిర్ణయానికి మూకుమ్మడిగా ఒప్పుకున్న కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. ముందుకొచ్చిన శ్రీశ్రీ ఎస్టేట్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎండీ భూపతిరాజు, పల్లపు శ్రీనివాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

నిండు జీవితానికి 2 చుక్కలు



పోలియో రహిత సమాజం నిర్మాణం మనందరి బాధ్యతని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి స్పందన వచ్చిందని అధికారులు వెల్లడించారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని కాలనీలు, బస్తీల్లోని కమ్యూనిటీహాళ్లు, బస్తీ దవాఖానాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆయా శిబిరాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



మన్సూరాబాద్ ప్రభుత్వ పట్టణ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



దివ్యజ్యోతి ఫౌండేషన్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది



ఆర్‌కేపురంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఉపేందర్‌రెడ్డి



వనస్థలిపురం ఆర్‌టీసీ కాలనీలో పోలియో చుక్కలను వేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



కొత్తపేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్



నాగోలులో చుక్కల మందు వేస్తున్న చింతల సురేందర్ యాదవ్, డాక్టర్ సరస్వతి



నందనవనం బస్తీ దవఖానాలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సుజాతానాయక్



సాహెబ్‌నగర్ పాఠశాలలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి